రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 264 మంగళవారం 07-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## కాంగ్రెస్ నేతలు ఓటర్ కార్డులు పంచుతున్నారు: ఈసీకి ఎంపీ రఘునందన్ ఫిర్యాదు



హైదరాబాద్ : కాంగ్రెస్ నాయకులు ఓటర్ ఐడీ కార్డులను పంపిణీ చేస్తున్నారంటూ ఎంపీ రఘునందన్ రావు విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నేతలు ఏకంగా ఓ దుకాణం పెట్టి మరీ ఓటర్ కార్డులు పంచుతున్నారని, ఈ విషయంపై తాను ఎన్నికల కమిషన్‌కు (ఈసీ) ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారంపై పలు కీలక ప్రశ్నలు సంధించారు.వాస్తవానికి ఎన్నికల కమిషన్ అధికారుల ద్వారా ప్రజలకు చేరాల్సిన ఓటర్ కార్డులు, కాంగ్రెస్ నాయకుల చేతుల్లోకి ఎలా వెళ్లాయని రఘునందన్ రావు సూటిగా ప్రశ్నించారు. ఇంత బహిరంగంగా నిబంధనలకు విరుద్ధంగా ఓటర్ కార్డుల పంపిణీ జరుగుతున్నా ఎన్నికల కమిషన్, జీహెచ్‌ఎంసీ కమిషనర్లు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.జూబ్లీహిల్స్‌లో ఓటర్ కార్డులు పంచుతున్న కాంగ్రెస్ నేత నవీన్ యాదవ్, ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి ఎలా అర్హుడవుతారని రఘునందన్ మండిపడ్డారు. "నవీన్ యాదవ్‌కు ఆ ఓటర్ ఐడీ కార్డులు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇచ్చారా? లేక ఎన్నికల కమిషన్ అందించిందా?" అని ఆయన ప్రశ్నించారు.

## బెంగళూరులో తేల్చుకుని రండి: రేవంత్ రెడ్డికి కవిత డిమాండ్



2లో

- అల్మట్టి ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కర్ణాటక ప్రభుత్వంతో తేల్చుకుని రావాలని సూచన
- దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చే అల్మట్టిపై గొంతు విప్పడం లేదేమని ప్రశ్న
- ఖర్గేను ఒప్పించి.. మెప్పించి రావాలన్న కవిత
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ కల్వకుంట్ల కవిత కీలక సూచన

## లంబాడీల పై జరిగే ధర్మయుద్ధం" పై
# అదివాసి సంఘాలు జాక్ తో రావాల్సిందే.

- ఈనెల 12న మానుకోట లో ఆదివాసీ నిరుద్యోగుల కవాతుకు పిలుపు నిచ్చిన ఆదివాసీ జాక్..
- ఓయూ విద్యార్థి సంఘ నాయకులు బట్టు వెంకటేశ్వర్లు, ఆదివాసీ యుద్ధ నౌక డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యేపొదెం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి,ఆధార్ సొసైటీ, రిటైర్డ్ ఉద్యోగులు జాక్ తో ఉన్నారు
- ప్రతి ఆదివాసి సంఘానికి ఒక్కరు వచ్చిన పోరాటం ఆగదు!కొనసాగుతుంది..
- ఆదివాసి జాబ్ చైర్మన్ రామకృష్ణ.
- ఆదివాసి జాక్ ప్రచార కమిటీ చైర్మెన్ డాక్టర్ మైపతి అరుణ్ కుమారు

రాష్ట్రంలోని లక్షలాదిమంది 9 తెగల మహిళా శక్తి స్వరూపిణీలకు శిరస్సు వంచి నమస్కారంచేస్తున్నానని,చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే ఉద్యమంలో మహిళా శక్తి ప్రాధాన భూమిక వహించాలని కోరారు మేడారం జాతరకు ముందు మహా భాహిరంగసభకు పిలుపు నిస్తున్నామని అన్నారు 9తెగల ఐదు రాష్ట్రాల మహారాష్ట్ర చత్తీస్గడ్ జారండ్ మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి సుమారు 5క్షల మంది మహిళలు హాజరు కావాలని ఆదివాసీ 9తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ మరియు జాక్ ప్రచార కమిటీ చైర్మెన్ ఆదివాసీ యుద్ధనౌక డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. భద్రాచలం నియోజక వర్గ పట్టణ కేంద్రంలో రాణి దుర్గావతి జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలవేశారు అనంతరం అన్నపూర్ణఫంక్షన్ హాల్ లో ఆదివాసీ మహిళ చైతన్యశక్తి ఆధ్వర్యం లో సనప అరుణ కుమారి అధ్యక్షతన సమీక్ష సమావేశంలో చుంచు రామకృష్ణ, అరుణ్ కుమార్ ముఖ్య అతిదులుగా హాజరై మాట్లాడారు



5లో



# ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.



2లో


## ఐఎన్ఎస్ ఆండ్రోత్ వచ్చేసింది... శత్రు జలాంతర్గాములకు చుక్కలు చూపిస్తుంది!

- విశాఖలో జలప్రవేశం చేసిన ఐఎన్ఎస్ ఆండ్రోత్ యుద్ధనౌక
- నౌకాదళంలో చేరిన రెండో యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ నౌక
- శత్రు జలాంతర్గాములను వేటాడటంలో ప్రత్యేక సామర్థ్యం
- 80 శాతానికి పైగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మాణం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



2




## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

మిగతా 2లో

## అమెరికాకు పాక్ అరుదైన ఖనిజాలు.. మొదలైన ఎగుమతులు, రాజుకున్న వివాదం

- అరుదైన ఖనిజాల ఎగుమతి కోసం పాకిస్థాన్, అమెరికా మధ్య కీలక ఒప్పందం
- ఒప్పందంలో భాగంగా పాక్ నుంచి అమెరికాకు చేరిన తొలి నమూనాల కన్సైన్‌మెంట్



2లో

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!


# జూబ్లీహిల్స్ ఎందుకీ తర్జనభర్జన

సమావేశమైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు గడ్డం వివేక్ వెంకట స్వామి, పొన్నం ప్రభాకర్‌లు దాదాపు రెండు గంటల పాటు సమావేశం అయ్యారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతో పాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు.రేసులో ఆశావహులెందరో : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలు, రిజర్వేషన్లకు సంబంధించి వెలువడిన గెజిట్ నోటిఫికేషన్లు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే జూబ్లిహిల్స్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నవీన్ యాదవ్‌తో పాటు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ అడుగుతున్న వారిలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కంచర్ల విజయలక్ష్మి, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డిలు ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

ఆ ముగ్గురికే బాధ్యతలు : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గంలో తాజా రాజకీయ పరిస్థితులు, అభ్యర్థి ఎంపికలపై చర్చించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా నియోజక వర్గంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులు చేపడుతూ పార్టీని బలోపేతం చేసే దిశలో ముందుకు వెళ్లుతున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి, తుమ్మల నాగేశ్వరరావులకే అభ్యర్థి ఎంపిక బాధ్యత అప్పగించారు. ఆశావహుల జాబితా సిద్ధం చేయడంతో పాటు వారికి పార్టీతో ఉన్న అనుబంధం, ప్రజల్లో వారికి ఉన్న పరపతి తదితర అంశాలను కూడా పొందుపరచాలని సూచించినట్లు తెలుస్తోంది.ఇటు జూబ్లీహిల్స్ – అటు స్థానికం : ఇక స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. నిన్న రాత్రి జరిగిన జూమ్ సమావేశంలో ఈ నెల 5వ తేదీ లోపు ఒక్కో జడ్పీటీసీ స్థానానికి ముగ్గురు అభ్యర్థుల లెక్కన జాబితాను సిద్దం చేసి పీసీసీకి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాల ఇంఛార్జి మంత్రులకు సూచించారు. ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండడంతో అభ్యర్థుల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. మరోవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోపై హైకోర్టులో ఈ నెల 8వ తేదీన హైకోర్టులో విచారణ కొనసాగనుంది. ప్రభుత్వానికి అనుకూలంగానే న్యాయస్థానం నిర్ణయం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. న్యాయస్థానం ఇచ్చే తీర్పుకు అనుగుణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు వెళ్లతామని స్పష్టం చేస్తున్నారు. ఈ నెల 8వ తేదీ తరువాతనే జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

**జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**13న ఉపఎన్నిక నోటిఫికేషన్,**

**21 వరకు నామినేషన్ గడువు**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో**

**3,92,669 ఓటర్లు**

తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం,పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

# సీజేఐ పైకి బూటు విసిరేందుకు ప్రయత్నించిన న్యాయవాదిని సస్పెండ్ చేసిన బార్ కౌన్సిల్



దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీ.ఆర్. గవాయ్‌పై ఓ న్యాయవాది బూటుతో దాడికి ప్రయత్నించడం సంచలనం సృష్టించింది. ఈ అనూహ్య ఘటనపై బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తీవ్రంగా స్పందించింది. ఆ న్యాయవాదిని తక్షణమే సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుమారు 11:35 గంటల సమయంలో సుప్రీంకోర్టులోని కోర్టు నంబర్ 1లో విచారణ జరుగుతోంది. ఆ సమయంలో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో నమోదైన న్యాయవాది రాకేశ్ కిశోర్, తాను ధరించిన స్పోర్ట్స్ షూ తీసి సీజేఐ బీ.ఆర్. గవాయ్ వైపు విసిరేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై బీసీఐ చైర్మన్ మనన్ కుమార్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాకేశ్ కిశోర్ ప్రవర్తన న్యాయవాదుల వృత్తిపరమైన ప్రవర్తనా నియమావళికి, కోర్టు గౌరవానికి పూర్తిగా విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, న్యాయవాది రాకేశ్ కిశోర్‌ను తక్షణమే ప్రాక్టీస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, సస్పెన్షన్ కాలంలో రాకేశ్ కిశోర్ దేశంలోని ఏ కోర్టులో, ట్రైబ్యునల్‌లో లేదా ఇతర అధికారిక వేదికలపైనా వాదించడం, ప్రాక్టీస్ చేయడంపై నిషేధం విధించారు.ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేయాలని ఢిల్లీ బార్ కౌన్సిల్‌ను బీసీఐ ఆదేశించింది. రాకేశ్ కిశోర్‌కు న్యాయవాది హోదాలో జారీ చేసిన గుర్తింపు కార్డులు, ప్రాక్సిమిటీ పాస్‌లు వంటివన్నీ చెల్లవని స్పష్టం చేసింది. ఈ సస్పెన్షన్ ఉత్తర్వుల కాపీలను సుప్రీంకోర్టు, అన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల రిజిస్ట్రీలతో పాటు అన్ని బార్ అసోసియేషన్లకు పంపాలని ఆదేశాలు జారీ చేసింది.అంతేకాకుండా, ఈ ఉత్తర్వులు అందిన 48 గంటల్లోగా తాను ఏ కేసులోనూ వాదించడం లేదని ధృవీకరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని రాకేశ్ కిశోర్‌ను బార్ కౌన్సిల్ ఆదేశించింది. సస్పెన్షన్‌ను ఎందుకు కొనసాగించకూడదో, తదుపరి క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేయనున్నట్లు బీసీఐ తెలిపింది. ఇది కేవలం మధ్యంతర ఉత్తర్వు మాత్రమేనని, న్యాయవాదుల చట్టం, 1961 ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.

# ఐఎన్ఎస్ ఆండ్రోత్ వచ్చేసింది... శత్రు జలాంతర్గాములకు చుక్కలు చూపిస్తుంది!

భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో శక్తివంతమైన అస్త్రం వచ్చి చేరింది. శత్రు జలాంతర్గాములను గుర్తించి, వాటిని ధ్వంసం చేయగల సామర్థ్యమున్న 'ఐఎన్ఎస్ ఆండ్రోత్' యుద్ధనౌక సోమవారం విశాఖపట్నంలో లాంఛనంగా జలప్రవేశం చేసింది. యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ (%ూబాౌ-ాబౌజ%) విభాగంలో ఇది రెండో నౌక కావడం విశేషం. ఈ నౌక చేరికతో భారత సముద్ర తీర ప్రాంతాల్లో, ముఖ్యంగా లోతు తక్కువగా ఉండే జలాల్లో భద్రత మరింత పటిష్ఠం కానుంది.విశాఖపట్నంలోని నావల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పు నౌకాదళ అధిపతి వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశీయంగా నిర్మించిన ఇలాంటి యుద్ధనౌకలు భారత సముద్ర రక్షణ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ ప్రయోజనాలను కాపాడటంలో, ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో 'ఐఎన్ఎస్ ఆండ్రోత్' ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ (%+ాజు%) నిర్మించిన ఈ యుద్ధనౌక, 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి నిలువుటద్దంలా నిలుస్తోంది. దీని నిర్మాణంలో 80 శాతానికి పైగా స్వదేశీ పరికరాలు, సాంకేతికతను ఉపయోగించారు. 77 మీటర్ల పొడవున్న ఈ నౌక, అత్యాధునిక ఆయుధాలు, సెన్సార్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలతో శత్రు జలాంతర్గాములను కచ్చితత్వంతో గుర్తించి, ఛేదించగలదు.

'ఐఎన్ఎస్ ఆండ్రోత్' కేవలం జలాంతర్గాముల వేటకే పరిమితం కాదు. సముద్ర గస్తీ, తీరప్రాంత రక్షణ, అన్వేషణ, సహాయక చర్యలు వంటి బహుళ విధులను సమర్థవంతంగా నిర్వహించగలదు. మూడు వాటర్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్స్ ఉండటంతో ఇది అత్యంత వేగంగా, చురుగ్గా కదలగలదు. లక్షద్వీప్‌లోని వ్యూహాత్మకంగా కీలకమైన 'ఆండ్రోత్' ద్వీపం పేరును ఈ నౌకకు పెట్టారు. ఈ యుద్ధనౌక రాకతో భారత నౌకాదళం బలం మరింత పెరిగిందని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అమెరికాకు పాక్ అరుదైన ఖనిజాలు.. మొదలైన ఎగుమతులు, రాజుకున్న వివాదం

పాకిస్థాన్, అమెరికా మధ్య ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. అరుదైన భూ ఖనిజాల ఎగుమతికి సంబంధించి ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం అమలు దిశగా ముందుకు సాగుతుండగా, ఈ వ్యవహారం పాకిస్థాన్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఇది దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించే 'రహస్య ఒప్పందం' అని ప్రతిపక్ష పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తోంది.

వివరాల్లోకి వెళితే, అమెరికాకు చెందిన 'యూఎస్ స్ట్రాటజిక్ మెటల్స్' (యూఎస్ఎస్ఎం) అనే సంస్థ గత సెప్టెంబర్‌లో పాకిస్థాన్‌తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, పాకిస్థాన్‌లోని ఫ్రాంటియర్ వర్క్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌డబ్ల్యూఓ) సమన్వయంతో సేకరించిన యాంటిమొనీ, రాగి, నియోడైమియం వంటి అరుదైన ఖనిజాల నమూనాలతో కూడిన తొలి కన్సైన్‌మెంట్‌ను అమెరికాకు పంపారు. పాకిస్థాన్‌లో ఖనిజాల వెలికితీత, శుద్ధి కేంద్రాల ఏర్పాటు కోసం సుమారు 500 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు యూఎస్ఎస్ఎం ప్రణాళికలు రచిస్తోంది.ఈ ఒప్పందం ద్వారా పాకిస్థాన్ ప్రపంచ ఖనిజ సరఫరా వ్యవస్థలో కీలక పాత్ర పోషించనుందని, తద్వారా బిలియన్ల డాలర్ల ఆదాయంతో పాటు ఉపాధి అవకాశాలు, సాంకేతిక బదిలీ జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పాకిస్థాన్‌లో సుమారు 6 ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని అంచనా. మరోవైపు, ఈ ఒప్పందం ద్వారా కీలకమైన ముడిసరుకుల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చని అమెరికా భావిస్తోంది.అయితే, ఈ ఒప్పందంపై పీటీఐ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పీటీఐ సమాచార కార్యదర్శి షేక్ వకాస్ అక్రమ్ మాట్లాడుతూ, వాషింగ్టన్‌తో ప్రభుత్వం కుదుర్చుకుంటున్న రహస్య ఒప్పందాల పూర్తి వివరాలను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. "ఇలాంటి ఏకపక్ష, రహస్య ఒప్పందాలు దేశంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను మరింత దిగజార్చుతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మొఘల్ చక్రవర్తి జహంగీర్ సూరత్ పోర్టులో బ్రిటీష్ వారికి వ్యాపార హక్కులు కల్పించడం వలనే దేశం వలస పాలనలోకి వెళ్లిందని, ప్రభుత్వం ఆ చారిత్రక తప్పిదం నుంచి పాఠాలు నేర్చుకోవాలని ఆయన హెచ్చరించారు.ఇదిలా ఉండగా, పస్నీ పోర్టును అమెరికాకు అప్పగించే ప్రతిపాదన ఉందంటూ వచ్చిన వార్తలను పాక్ సైనిక వర్గాలు ఖండించాయి. అది కేవలం ఒక వాణిజ్యపరమైన ఆలోచన మాత్రమేనని, అధికారిక విధానం కాదని స్పష్టం చేశాయి. దేశంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పాలక పక్షాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నాయని అక్రమ్ ఆరోపించారు.

# సీజేఐపై బూటుతో దాడికి యత్నం... ప్రధాని మోదీ స్పందన

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం.ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక... 14న ఫలితాలు

అనివార్యమైంది.ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది.తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝూరండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. మజ్లిస్ విషయంలో మహేశ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఉప ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ తమతోనే ఉంటుందని, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మజ్లిస్ తమకు ఫ్రెండ్లీ పార్టీ అని వ్యాఖ్యానించారు.

కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అద్భుత విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్‌ను బీసీలకు ఇచ్చే అవకాశం ఉందని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై కూడా ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పరిస్థితిని బట్టి మిత్రపక్షాల అభ్యర్థులకు కూడా టిక్కెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. సీపీఎం, సీపీఐ, తెలంగాణ జనసమితి అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చే అవకాశం ఉందని వెల్లడించారు.డిసెంబర్ చివరి నాటికి పార్టీ పదవులన్నింటిని భర్తీ చేస్తామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు తీర్పును తాము ముందుగా ఊహించిందేనని ఆయన అన్నారు. త్వరలో కామారెడ్డిలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు.. స్పందించిన పొన్నం ప్రభాకర్

**బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్న మంత్రి**

**అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని**

**ముందుకు వెళుతున్నామని వ్యాఖ్య**

**బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శ**



తెలంగాణలో బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చట్టబద్ధంగా ఆమోదించుకుని ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు.బీజేపీ అన్ని రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చట్ట సవరణ బిల్లు, ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటున్నది బీజేపీ నేతలేనని ఆయన మండిపడ్డారు. రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి, ఇప్పుడు ఆ పార్టీ నేతలు మాట మారుస్తున్నారని విమర్శించారు.

తెలంగాణ బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి బిల్లులను ఆమోదింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఒక ఫ్యూడలిస్టు పార్టీ అని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన విమర్శించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు గతంలో హెచ్‌సీయూలో ఎస్సీలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇచ్చిన బీజేపీ, బీఆర్ఎస్ ఇప్పుడు న్యాయ ప్రక్రియలోనూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఫామ్‌హౌస్‌లో మైనర్ల 'ట్రాప్ హౌస్ పార్టీ' - సడెన్ ఎంట్రీతో షాక్ ఇచ్చిన పోలీసులు

మొయినాబాద్ చెర్రీవోక్స్ ఫాంహౌస్ వ్యవహారం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ట్రాప్ హౌస్ పార్టీలో ఆర్గనైజర్లు, డీజే ప్లేయర్లు సహా మొత్తం 65 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. ఇన్‌స్టాలో వచ్చిన సమాచారంతో 59 మంది యువతి, యువకులు పార్టీకి వచ్చారు. 22 మంది మైనర్లు కూడా ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇషాన్ అనే యువకుడు ఈ పార్టీ నిర్వహించినట్లుగా పోలీసులు గుర్తించారు. అతడు ఇటీవలే కెనడా నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రాప్‌హౌస్ పేరిట ఓ పేజీను క్రియేట్ చేశాడు. అక్టోబర్ 4వ తేదీన చెర్రీవోక్స్ ఫాంహౌస్‌లో పార్టీ నిర్వహించాడు.

అసలేం జరిగిందంటే? : వారంతా మైనర్లు. ఇన్‌స్టాలో పరిచయమైన వీరంతా ఓ బృందంగా మారి మత్తు పార్టీ చేసుకున్నారు. ఈ వేడుకలో డ్రగ్స్ ఉన్నాయనే సమాచారం రాజేంద్రనగర్‌లోని ఎస్‌వోటీ పోలీసులకు అందింది. దీంతో అక్కడకు చేరుకుని తనిఖీ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నగరానికి చెందిన ఒక డీజే ఇన్‌స్టా యాప్‌లో 'ట్రాప్ హౌస్.9 ఎంఎం' పేరుతో అకౌంట్ నిర్వహిస్తున్నాడు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ట్రాప్ హౌస్ పార్టీని నిర్వహిస్తున్నట్లుగా అతడు ప్రకటనలు గుప్పించాడు. అయితే ఇది మామూలు పార్టీ కాదని, ఇక్కడకు వస్తే అంతులేని ఆనందాన్ని ఆస్వాదించవచ్చని అందరినీ ఊరించాడు.ముందుగానే పాస్‌లు తీసుకోవాలని చెప్పి : శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరిగే పార్టీలో పాల్గొనేందుకు ముందుగా పాస్‌లు తీసుకోవాలని నిర్వాహకుడు షరతు విధించాడు. ఇందుకోసం ఒక్కరికైతే రూ.1,600, జంటగా వస్తే రూ.2,800 అని ధర నిర్ణయించాడు. ఇన్‌స్టాలో ఇది చూసిన మైనర్లు పార్టీలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన 59 మంది వికారాబాద్ జిల్లా మొయినాబాద్‌లోని చెర్రీవోక్స్ ఫామ్‌హౌస్‌నకు చేరారు.సడెన్ ఎంట్రీతో షాక్ ఇచ్చిన పోలీసులు : దీనిపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు, ఫామ్‌హౌస్‌లో 50 మంది మత్తులో జోగుతున్న సమయంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు.

## ఘనంగా మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదిన వేడుకలు.



తొలి సమయం: ఇనుగుర్తి, అక్టోబర్ 06:ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా నాయకులు బైర్ అశోక్ గౌడ్, చిన్నాలకట్టయ్య, గుజ్జునూరి బాబురావు, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,ఇనుగుర్తి మరియు పలు గ్రామాల గ్రామపార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, ఇనుగుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్ల%శీ%ల మురళి,తమ్మడపెల్లి కుమార్, మహంకాళి సలీం, నాగేల్లి సుధీర్, కొణతం ప్రభాకర్, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది

## నాగిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిది డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 06వనపర్తి మండలం సవాయి గూడెం గ్రామ మాజీ సర్పంచ్ సాని నాగిరెడ్డి మరణ వార్త కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు నాగిరెడ్డిపార్థివ దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. సవాయిగూడెం గ్రామమానికి 18 సంవత్సరాలు సర్పంచిగా నియామకమై గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. నాగిరెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని తెలిపారు. నాగిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. . నాగిరెడ్డి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.నివాళులర్పించిన వాళ్ళు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్ , సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి, ధర్మారెడ్డి, ఎంట్ల రవి, విజయ్ , వెంకటేష్ ,పెద్దమండది మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు .

### దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామం కు చెందిన వోలాద్రి సత్తిరెడ్డి కన్నుమూత నివాళులుల అర్పించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 6: దంతాలపల్లి మండలం రామానుజాపురం గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్ వొలాద్రి రమేష్ రెడ్డి తండ్రి వొలాద్రి సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు.మృతుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసానిచ్చిన ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ .వొలాద్రి సత్తిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ,దుఃఖాన్ని తట్టుకునే ధైర్యాన్ని పొందే విధంగా ఆ దేవుడిని అందరూ ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్, తోరూర్ %డ% దంతాలపల్లి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ , మాజీ ఎంపిటిసి నెమ్మది యాకయ్య ,అలాగే మండలంలోని జిల్లా నాయకులు, మండల నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కంబాలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



తొలి సమయం మహబూబాబాద్, అక్టోబర్.06సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ మండలంలోని ముత్యాలమ్మ గూడెం బాలికల ఆశ్రమ పాటశాలను, అంగన్వాడీ కేంద్రం , మండల ప్రాథమిక పాటశాలను, కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లైబ్రరీ తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల యొక్కవివరాలను, వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థులతో ముచ్చటించి వారి విషయావగహన పరీక్షించారు. విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం, డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాట్యాంశాలను పూర్తిచేయాలన్నారు, విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనంతో పాటు, మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు,విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేలా పాట్యాంశాలను భోదించాలని అన్నారు. క్రమం తప్పకుండా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, వారి యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్య సానిటేషన్ చేయాలన్నారు, ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంచాల శ్రీను పుట్టినరోజు వేడుకలు



సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 6 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం ప్రాంతానికి గర్వకారణమైన వ్యక్తి మంచాలశ్రీను సమాజ సేవలో అంకితభావంతో పనిచేసిన వ్యక్తి ప్రత్యేకంగా ఫిజికల్ హ్యాండి క్యాప్డ్ గా ఉన్నప్పటికీ తన జీవితం ద్వారా ఇతరులకు మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప యోధుడు ఈరోజు ఆయన పుట్టినరోజు వేడుకలు సుజాతనగర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు మంచాల శ్రీను చిన్నప్పటి నుంచే కష్టాలను ఎదుర్కొన్నారు శారీరక పరిమితులు ఉన్నప్పటికీ ఆయన మనోబలం మాత్రం అసాధారణం తన దివ్యాంగతను ఒక అడ్డంకిగా కాకుండా సమాజ సేవకు ప్రేరణగా మార్చుకున్నారుఆయన జీవితం మనకు చెబుతుంది మన శరీరం బలహీనమై ఉండవచ్చు కానీ మనసు బలహీనమైతేనే మనం ఓడిపోతాం ఆయన దివ్యాంగుల సమాజ హక్కులు ప్రభుత్వ పథకాల సద్వినియోగం మరియు ఆత్మగౌరవం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారుపేదలకు ఆహారం దుస్తులు విద్యా సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు మంచాల శ్రీను పుట్టినరోజు వేడుకలు కేవలం ఒక వ్యక్తి పుట్టినరోజు కాదు ఇది సేవా భావం ధైర్యం ఆత్మగౌరవం మరియు మానవతా విలువలకు ఇచ్చే గౌరవం సుజాతనగర్ ప్రజలందరి తరపున మంచాల శ్రీను జన్మదిన శుభాకాంక్షలు మీ ఆరోగ్యం ఆనందం మరియు సేవా యాత్ర ఎల్లప్పుడూ కొనసాగాలని కోరుకుంటున్నాం సమాజం కోసం బ్రతికినవారే నిజమైమహానుభావులు

# ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం







తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 6దేశంతో ప్రతి చోట ఓటు చోరీ చేసింది బిజెపి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో 100 మందితో సంతకాల సేకరణ చేపట్టాలని ఏఐసీసీ ఆదేశించింది. వనపర్తి జిల్లాలోసంతకాల సేకరణలో భాగంగా గోపాల్ పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసి కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు.త్వరలో ఎన్నికలు జరిగే బీహార్ రాష్ట్రంలో బిజెపి పార్టీ పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసిందని లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ గారు ఆధారాలతో చూపించారు అని అన్నారు.ఎన్నికల సంఘం కానీ బిజెపి పార్టీ కానీ రాహుల్ గాంధీ గారు చెప్పిన వాస్తవాలు తప్పు అని చెప్పాలేక పోయరు అని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 2018 ఎన్నికలలో ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని , దక్షిణ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నా కూడా ఒకే ఒక్క సీటు గెలవడమే ఈవీఎం ట్యాంపరింగ్ కు సూచిక అని అన్నారు.ప్రజాస్వామ్యంలో వ్యక్తి తన యొక్క సొంత అభిప్రాయాన్ని కూడా దొంగలించడంప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు.
బీహార్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ గారు ఓట్ అధికార యాత్ర చేపట్టి ప్రజలను చైతన్య పరచడంతో ఎన్నికల సంఘం కొత్త ఓటర్ లిస్ట్ ను ప్రకటించిందని అది రాహుల్ గాంధీ గారి విజయమని అన్నారు.చిన్నారెడ్డి గ్రామంలో కార్యకర్తలతో కలిసి100 సంతకాల సేకరణ చేశారు.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఓటు చోరీ కి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టిందని దానిలో భాగంగా జిల్లాలో జయన్న తిరుమలపురంలో సంతకాల సేకరణ చేపడుతున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా సంతకాల సేకరణ చేపట్టి వాటి అన్నిటిని 15 తేదీన పిసిసికి పంపవలసి ఉంటుందని ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయ వలసిందిగా తెలియజేశారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా %చీూఖ×% అధ్యక్షుడు రోహిత్, వనపర్తి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాగి అక్షయ్, వనపర్తి మండల్ %చీూఖ×% అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, తాడిపర్తి గ్రామ మాజీ సర్పంచ్ జోగు శాంతన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరిబాబురెడ్డి, ధర్మారెడ్డి,మెంటే పల్లి రాములు, ఎంట్ల రవి, కొండన్న,విజయ్, గోవర్ధన్,వెంకటేష్, లోకేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బాలేశ్వర్, బండలయ్యా, బొజ్జయ్య యాదవ్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# వనపర్తి 20 వ వార్డు గాంధీనగర్ లో ఘనంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జన్మదిన సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 06సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన %ాచీ=% బర్త్ డే కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలు రమేష్ టీం.వనపర్తి జిల్లా కేంద్రంలో 20వ వార్డు గాంధీనగర్ లో వనపర్తి అభివృద్ధి ప్రధాత శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు ప్రధానం చేసిన వనపర్తి %దీ=ా% సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి వనపర్తి నీ అభివృద్ధి పథంలో నడిపించిన శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు అన్ని చెరువులను ట్యాంక్ బండ్లుగా, %జీచీూఖ% యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, ఫిషరీస్, రోడ్ల విస్తరణ, సీసీ రోడ్లు, మిషన్ భగీరథ, ఏదుల రిజర్వాయిర్, సాగునీరు కు కృషి చేశారు అని యువకులు అందరు గత మూడు రోజులుగా నిరంజన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి నీ గుర్తు చేసుకున్నారుఈ సందర్భంగా %ాచీ=% కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని మంచిగా రాణించిన టీం సభ్యులను అభినందనలు తెలిపిన సునీల్ వాల్మీకి రాబోయే రోజుల్లో ఆట మీద ఇంకా మంచి నైపుణ్యం సాధించి జిల్లా స్థాయి లో రాణించాలి అని యువకులను ప్రోత్సహించడం జరిగింది.విన్నర్స్ టీం రమేష్ (%ఐ%), గంగాధర్ (%జఐ%), శివానందు, వంశీ, అశోక్, హర్ష, పవన్, బన్నీ, చంటి, రామ్ చరణ్, ఒమేష్. రన్నెర్స్ టీం వేణు, రాజేష్, పరమేష్, శివ, గణేష్, రామ్ ప్రసాద్, రమేష్, బబ్లు, రెహ్మత్, శివ రిదు, మధు ఈ సందర్బంగా నిరంజన్ రెడ్డి గారి జన్మదిన సందర్బంగా టోర్నమెంట్ పాల్గొన్న సునీల్ వాల్మీకి యూత్ సభ్యులు బాలరాజు, అరుణ్, నాగరాజు, రాజు, నిర్వాహకుల బృందం కుమార్, జనార్దన్, ఇబ్రహీం, మహేష్, నరేందర్, ఆఫ్టబ్, శివ, మాట మహేష్, సాయి సాగర్, మహేష్ డే, వెంకటేష్ పాల్గొన్నారు.

## యవనాయకులు వాంకుడోత్ సురేందర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శ.



### అండగా ఉంటానని ఎమ్మెల్యే హామి

తొలి సమయం, గార్లఅక్టోబర్, 06.
గార్ల మండలం ,బుద్ధారం గ్రామ పంచాయితి. బుద్ధారం తండా గ్రామం కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వాంకుడోత్ సురేందర్. గత కొద్ధి రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఈరోజు వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి అండగా ఉంటానని హామి ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య.
వారి వెంట గార్ల మండల నాయకులుపోటు శ్రీను,మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ భుక్యా నాగేశ్వరావు,పాషా,బాబులాల్,భుక్యా రాందాస్,బానోత్ రమేష్,వాంకుడోత్ ఉపేందర్,వాంకుడోత్ శ్యామ్ కుమార్,గుగులోత్ సుమణ్,భుక్యా భధ్రు,వాంకుడోత్ సంతోష్ తదితరులు ఉన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 07 అక్టోబర్2025

## సుప్రీంకోర్టు న్యాయమూర్తిని అవమానించడం దేశాన్ని అవమానించడమే హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు

### డాక్టర్ మంగళపల్లి హుస్సేన్



మహబూబాబాద్ జిల్లా అక్టోబర్. 06 సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని అవమానించడం అంటే దేశాన్ని అవమానించడమేనని హుమెన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ అన్నారు సోమవారము జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో స్థానిక విలేకరుల సమావేశంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్ మాట్లాడుతూ, భారత దేశ సుప్రీంకోర్టు వ్యవస్థలో ప్రధాన న్యాయమూర్తి సిజెఐ గయాయ్ పై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే భావించాలి అన్నారు, భారతీయ న్యాయ వ్యవస్థను గౌరవించాల్సింది పోయి అవమానపరచడము సిగ్గుచేటు అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడం భారత రాజ్యాంగాన్ని కాపాడడం ప్రజల హక్కులను కాపాడటం వంటి రక్షణ చర్యలు తీసుకునేది అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అన్నారు అలాంటి ధర్మాసనంపై చెడు ప్రయోగాలు చేస్తే ఊరుకునేదే లేదని అన్నారు.

## అల్లపల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం - అభివృద్ధి దిశగా ప్రజలకు చైతన్యం కలిగించిన

### భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు





తొలి సమయం అల్లపల్లి మండలం అక్టోబర్, 06.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.రేగా కాంతారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ %-%ఊరి అభివృద్ధి అంటే కేవలం వాగ్దానాలు కాదు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే సేవ.ప్రతి ఓటు విలువైనది. మన ఊరి భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది.అభివృద్ధి కోసం, ప్రజల మేలుకోసం పనిచేసే నాయకుడిని ప్రజలు ఎన్నుకోవాలి అని ప్రజలకు స్పష్టం చేశారు.అలాగే ఆయన ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి,“ఓటు మన హక్కు మాత్రమే కాదు %-% మన బాధ్యత కూడాజాగ్రత్తగా ఆలోచించి, నిజంగా సేవా భావంతో పనిచేసే వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అని తెలిపారు.రేగా కాంతారావు స్పష్టమైన ఆలోచనలతో,ప్రజలలో చైతన్యం కలిగించే ఆయన మాటలతో సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.మండల నాయకులు ఆయన నాయకత్వాన్ని ప్రశంసిస్తూ,అల్లపల్లి మండల అభివృద్ధి దిశగా కాంతారావు గారి మార్గదర్శకం బలంగా ఉంది అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు యువనేతలు, మహిళా నాయకులు, గ్రామస్థులు పాల్గొనిబి .ఆర్.ఎస్ .పార్టీ పట్ల తమ మద్దతును వ్యక్తం చేశారు.సమావేశం చివరగా కార్యకర్తలు రేగా కాంతారావు కి ఘన స్వాగతం పలికారు.ప్రజల మన్ననలు పొందిన నాయకుడు %-% రేగా కాంతారావు ,అభివృద్ధి పథంలో గుండాల మండలాన్ని ముందుకు నడిపిస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసీలు సత్తా చాటాలి



తొలి సమయం, ములకలపల్లిఅక్టోబర్, 06.. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు జనరల్,బీసీలుగా రిజర్వ్ చేయటాన్ని ఆదివాసి సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర తీవ్రంగా ఆక్షేపించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం ప్రకారం 100% సర్పంచులు వార్డు మెంబర్లు ఎంపీటీసీ జడ్పిటిసి లన్ని ఆదివాసులకు రిజర్వడ్ చేయబడ్డాయని, ఏజెన్సీ చట్టాలను ధిక్కరిస్తూ జనరల్, బీసీలుగా కొన్ని మండలాలను జడ్పీటీసీలను రిజర్వడ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం వెంటనే పూర్తి ఏజెన్సీ ప్రాంతాల జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్,ఆసిఫాబాద్ నిర్మల్ జడ్పీ చైర్మన్లు ఆదివాసులకు రిజర్వ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆదివాసి హక్కులు చట్టాలను ఉల్లంఘించే పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ఆదివాసి యువకులు మహిళలు పెద్ద ఎత్తున బరిలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సమావేశంలో ఆదిమ ఆదివాసి హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోయం సత్యనారాయణ,జి.ఎస్.ఎస్ రాష్ట్ర నాయకులు అరెం ప్ర శాంత్, ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు కోంద్రు సుందర్ కోర్స.

# పార్టీ పట్ల విధేయత, నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న నాయకులకు ప్రాధాన్యత.

### .సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు.





తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 06 వనపర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల్లో కోర్టు తీర్పు కీలకం కానుంది.బి.సిల రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.మేధావులు ప్రభుత్వానికి కొమ్ము కాయడం దురదృష్టకరం.కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక. వనపర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అధ్యక్షులు కే.మాణిక్యం ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది.
ఇట్టి సమావేశములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకుల,కార్యకర్తల అభిప్రాయాలను సావధానంగా విని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అలవికాని,ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని దుయ్యబట్టారు బి. సిలను గందరగోళ పరిస్థితులకు గురిచేయడం పట్ల బి.సి.నాయకులు స్పందించకుండా ఉండడం మంచిది కాదని ఆయన అన్నారు.పదవీకాంక్షతో కోదండరాం బృందం నైతిక విలువలు కోల్పోయారని అన్నారు.రైతులు,విద్యార్థులు,మహిళలు ,కార్మికులు,నిరుద్యోగులు తమ తప్పు తెలుసుకున్నారని మరోసారి కె.సి.ఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు.
నియోజకవర్గంలో జనరల్ స్థానాలలో కూడా ఎస్.టి,బి. సిలకు పదవులు ఇచ్చాం. ప్రభుత్వం ఇప్పుడు 42శాతం రిజర్వేషన్లు అని హంగామా చేస్తున్నారని,గత 9ఏండ్లలో పాన్ గల్ జనరల్ స్థానాలలో ఎస్.టి బిడ్డను,వనపర్తి మున్సిపాలిటీలో బి.సి.బిడ్డను అందలం ఎక్కించిన ఘనత బి.ఆర్.ఎస్ పార్టీది అని అన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో విసిగి పోయారని ఓడినా నిత్యం మనం ప్రజలకు అండగా ఉన్నాము కాబట్టి తప్పక ఆదరిస్తారని అన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ సీట్లు గెలుస్తామని గౌరవ నిరంజన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో భాను ప్రకాశ్ రావు,విజయ్ కుమార్,మతీన్,రఘువర్ధన్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,ధర్మా నాయక్,మాధవరెడ్డి,దేవర్ల. నరసింహ,సాయి ప్రసాద్, నందర్శనరెడ్డి,చిట్యాల.రాము,మల్లయ్య,లక్ష్మీకాంత్ రెడ్డి,విష్ణు,ధర్మశాస్త్ర, టీక్యా నాయక్,కృష్ణా నాయక్,బుచ్యా నాయక్,మోతిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

# బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల స్థానిక సంస్థల సన్నాహక సమావేశం.

### ముఖ్య అతిధిగా హజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### స్వర్గీయ దామోదర్ రెడ్డి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే నివాళి.





తొలి సమయం, బయ్యారంబీఅక్టోబర్, 06.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల, సన్నాహక సమావేశంలో భాగంగా ముఖ్య అతిధిగా హాజరై కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు కలిసి కట్టుగా పనిచేయాలని,మన ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని,ప్రతిపక్ష పార్టీల వారు యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించేందుకు చుస్తున్నారు అని,యూరియా సరఫరా అనేది కేంద్ర ప్రభుత్వం భాధ్యత అని,తెలంగాణ రాష్టం కు వాటా ప్రకారం రావల్సిన యూరియా కెటాయించకపోవడంతో మన కాంగ్రెస్ పార్టీ ఎంపిలు పోరాటం చేసారు అని గుర్తు చేసారు అధే విధంగా బయ్యారం మండలంలో ప్రతి మారుమూల పల్లెకు రోడ్లు బ్రిడ్జ్ లు,విద్యుత్ సబ్ స్టేషన్లు,అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రజా ప్రభుత్వం చేస్తుందని,బయ్యారం మండలం ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికలో మండలంలోని 13 ఎంపిటిసి స్థానాలు,1 జెడ్పిటిసి స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం కావాలని,కార్యకర్తలందరు అకుంటిత దీక్షతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య,మండల సొసైటి చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బిజ్జా వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా ప్రవిణ్,మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రాము,మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,నాయకులు సనప సోమేష్,కారం భాస్కర్,విరా రెడ్డి,రవి ముఖ్య నాయకులు కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గోన్నారు.

# పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయాలి.

### అక్టోబర్ 7న ఇల్లెందులో జరుగు సదస్సును జయప్రదం చేయండి.

### సంఘీభావ కమిటి పిలుపు



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 06.పాలస్తీనా పై అమెరికా సామ్రాజ్యవాద ప్రోత్బలంతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను ఆపాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న ఇల్లెందులో జరిగు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,ఇల్లందు పాలస్తీనా సంఘీభావ కమిటీ కన్వీనర్ ఆవునూరి మధు,సిపిఎం జిల్లా నాయకులు ఎస్ఏ. నబి,సిపిఐ పట్టణ కార్యదర్శి భాసా శ్రీనివాస్,సిపిఐ (ఎం-ఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్.కే.యాకూబ్ షావలి,టిడిపి పట్టణ అధ్యక్షులు ముద్రగడ వంశీ,సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ(చంద్రన్న వర్గం)నాయకులు జే.గణేష్ పిలుపునిచ్చారు.
సోమవారం ఇల్లందు సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సంఘీభావ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.
పాలిస్తీనా ప్రజలకు మద్దతుగా అక్టోబర్ 7న ఇల్లెందులో తలపెట్టిన ర్యాలీ పోలీసుల అనుమతి లేని కారణంగా అయిత ఫంక్షన్ హాలులో ఉదయం 11గంటలకు సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సదస్సుకు విద్యార్థి,యువకులు,మత సంస్థలు, కార్మికులు,మహిళలు, మేధావులు,విద్యాసంస్థల యజమానులు, అసోసియేషన్లు,వివిధ ప్రజాసంఘాలు,అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.
సిపిఐ పట్టణ కార్యదర్శి భాసా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్,సిపిఐ పట్టణ నాయకులు బి. ఆంజనేయులు,పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,ఏరియా కమిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### ఎమ్మెల్యే రామచంద్రనాయక్



తొలి సమయం మరిపెడ అక్టోబర్ 6: మారిపేడ మండల కేంద్రంలో డోర్నకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి, స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పిటిసి ,కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దామని కార్యకర్తలు ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ టికెట్లు వర్తిస్తాయని, కార్యకర్తలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారు గొప్పలకు వెళ్లి స్థానిక ఎన్నికల్లో నిలబడి అప్పుల పాలు కావద్దని ,దయచేసి ఇబ్బంది పడవద్దని పిలుపునిచ్చారు,యువతకు ప్రాధాన్యతనిస్తూ ఏకగ్రీవం అయితే ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని తెలిపారుడోర్నకల్ నియోజకవర్గంలో ఒక్క జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచి, ఆఖరికి వార్డ్ నెంబర్ కూడా టిఆర్ఎస్ను గెలవనీయకుండా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నరసింహులపేట మండల స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తలు సమావేశం



తొలిసమయం నరసింహుల పేట అక్టోబర్ 6:నరసింహుల పేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన బిఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ప్రసంగించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యేడిఎస్ రెడ్యా నాయక్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో గెలుపు ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలను తిప్పికొడుతూ,ఆరు పథకాల అమలులో లోపాలను ప్రజలకు తెలియజేస్తూ వారి జూట హామీలను ఎండగట్టాలనీ కోరారు,ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు మైదం దేవెందర్,వైస్ ఎంపీపీ జాటోత్ దేవెందర్,కుంభం సువీర్ రెడ్డి,యల్లు మధుసూదన్ రెడ్డి, ఎస్.కె ఖాజామియా, నెలకుర్తి నర్సింహారెడ్డి ,మిరియాల వెంకన్న,కొండబత్తిని జగదీశ్వర్ , కొత్త రవీందర్ రెడ్డి,గుగులోత్ రవి,బానోత్ సురేష్,మారపంగు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేస్తేనే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలి

### పసుమర్తి సీతారాములు బి ఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు

### మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య

### మంగళపల్లి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్



తొలి సమయం తొర్రూర్ అక్టోబర్ 6:తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామ ఎంపీటీసీ క్లస్టర్ వైజాగ్ జరిగిన గ్రామ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక బూటకపు హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకపోగా ప్రజల్ని, రైతులని ,కూలీలని, విద్యార్థులని, యువతను, నిరుద్యోగులను మోసం చేస్తూ తప్పుడు విధానాలతో ముందుకు పోతుందనీ.ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి మాయ మాటలు చెప్పి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని బోగస్ మాటలు చెప్పి ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ పాలన కొనసాగిస్తుందనీ, ఇప్పటికైనా ప్రజలు వాస్తవాన్ని గమనించి కాంగ్రెస్ కి పార్టీ కి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ , ఎంపిటిసి పరిధి ఇన్చార్జిలు ధరావత్ జై సింగ్, ధరావత్ బాలు, నిమ్మల శేఖర్ గౌడ్ ,వెంకటాపురం మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, భూక్య శోభన్ మండల పార్టీ ఉపాధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు బొలగాని శ్రీను, శీలం వెంకన్న గౌడ్, పో రెడ్డి వీరారెడ్డి, పిచ్చి రెడ్డి ఉప్పల్ రెడ్డి, మల్లేష్ ఐలయ్య సుధాకర్ గుండాల యాదగిరి, బొందయ్య భాస్కర్ శ్రీనివాస్ మధుకర్ రంజిత్ కుమార్ రామచంద్రయ్య నాయక్ ,వీరన్న , బద్రి నాయక్ వెంకన్న నాయక్ రామోజీ నాయక్ రవీందర్ నాయక్ శ్రీను నాయక్ రమేష్ నాయక్ మోహన్ నాయక్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## లంబాడీల పై జరిగే ధర్మయుద్ధం" పై

# అదివాసి సంఘాలు జాక్ తో రావాల్సిందే.

**రాష్ట్రంలోని లక్షలాదిమంది 9 తెగల మహిళా శక్తి స్వరూపిణీలకు శిరస్సు వంచి నమస్కారంచేస్తున్నానని,చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే ఉద్యమంలో మహిళా శక్తి ప్రాధాన భూమిక వహించాలని కోరారు మేడారం జాతరకు ముందు మహా భాహిరంగసభకు పిలుపు నిస్తున్నామని అన్నారు 9తెగల ఐదు రాష్ట్రాల మహారాష్ట్ర చత్తీస్గడ్ జారండ్ మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నుండి సుమారు 5క్షల మంది మహిళలు హాజరు కావాలని ఆదివాసీ 9తెగల జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ మరియు జాక్ ప్రచార కమిటీ చైర్మెన్ ఆదివాసీ యుద్ధనౌక డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ అన్నారు. భద్రాచలం నియోజక వర్గ పట్టణ కేంద్రంలో రాణి దుర్గావతి జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాలవేశారు అనంతరం అన్నపూర్ణఫంక్షన్ హాల్ లో ఆదివాసీ మహిళ చైతన్యశక్తి ఆధ్వర్యం లో సనప అరుణ కుమారి అధ్యక్షతన సమీక్ష సమావేశంలో చుంచు రామకృష్ణ, అరుణ్ కుమార్ ముఖ్య అతిదులుగా హాజరై మాట్లాడారు**



- ఈనెల 12న మానుకోట లో ఆదివాసీ నిరుద్యోగుల కవాతుకు పిలుపు నిచ్చిన ఆదివాసీ జాక్..
- ఓయూ విద్యార్థి సంఘ నాయకులు బట్టు వెంకటేశ్వర్లు, ఆదివాసీ యుద్ధ నౌక డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యేపొదెం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి,ఆధార్ సొసైటీ, రిటైర్డ్ ఉద్యోగులు జాక్ తో ఉన్నారు
- ప్రతి ఆదివాసి సంఘానికి ఒక్కరు వచ్చిన పోరాటం ఆగదు!కొనసాగుతుంది..
- ఆదివాసి జాబ్ చైర్మన్ రామకృష్ణ.
- ఆదివాసి జాక్ ప్రచార కమిటీ చైర్మెన్ డాక్టర్ మైపతి అరుణ్ కుమారు



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ / భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 6 :** అనేక ఆదివాసీ సంఘాలు అనివార్యంగా జాక్ ఆదేశానుసారంగా పనిచేయాల్సిందేనని, కొన్ని ప్రత్యేక సంఘాలు తమ ప్రత్యేక పిలుపులతో ఉద్యమాన్ని పక్కదోవ పట్టిస్తామంటే కుదరదని అన్నారు. ఉద్యోగ, నిరుద్యోగ, అత్యున్నత స్థాయి రిటైర్డ్ ఉద్యోగులు, పోలీస్ రెవెన్యూ, ఆరోగ్యశాఖ, తాపె సంఘాలు, మరియు అది ఆదివాసి సంక్షేమ సంఘం నుండి ఒక్కొక్కరు వచ్చినా సరిపోతుందని, ఆ సంఘాల బాధ్యులు ధర్మ యుద్ధంలో వ్యక్తిగత బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు. మహిళ చైతన్య శక్తి సభ్యులకు సూచన చేస్తూ వివిధ సంఘాలలోనున్న వ్యక్తులు సంకుచితత్వదోరణి మర్యాద చేయలేదని, ప్రత్యేక ఆహ్వానం లేదనో మోరాయిస్తే సీరియస్ గా చెప్పి ఉద్యమంలో పాల్గొన్న విధంగా చొరవ తీసుకోవాలన్నారు.. జాక్ కు అనుసంధానమై ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే ఉదయం వీరయ్య, ఆధార్ సొసైటీ అనుబంధ మహిళా చైతన్య శక్తి. ఓయూ విద్యార్థి సంఘం నాయకులు బట్టు వెంకటేశ్వర్లు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఆదివాసి హక్కుల,అస్తిత్వ యుద్ధనౌక డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ జాక్కు అంకితభావంతో అనుసంధానమై పని చేస్తున్నారని ఇక మిగిలిన ఆదివాసి సంఘాలు అనివార్యంగా కలిసి రావాలని కోరారు, లీగల్ యాక్షన్ కమిటీ తన పని తాను చేసుకుందని. ఎవ్వరు శశబిషలు చేసిన లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని లక్ష్యంతో కొనసాగుతున్న ధర్మ యుద్ధ పోరాటం ఆగదు అని కుండబద్దలు కొట్టారు. ఒకే ఒక్క జీవో తో చట్ట బద్దత లేకుండా ఎస్టీ జాబితాలో కొనసాగుతూ లంబాడాలు, ఐపీఎస్, ఐఏఎస్లు కేంద్ర మంత్రులు, వందలాదిమంది ఇంజనీర్లు డాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, బడా వ్యాపారవేత్తలు కాంట్రాక్టర్లు రియల్టర్ లు గా అభివృద్ధి చెందారని, మూల ఆదివాసీల దగ్గర ఏమున్నది చిన్న సన్నకారు ఉద్యోగాలు తప్ప అన్నారు ఇంకా వారి పట్ల ఆదివాసి సంఘాల ఉదాసీనత అవివేకం అన్నారు,ఐదు రాష్ట్రాల చత్తీస్గడ్ జారండ్ మధ్యప్రదేశ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి మేడారం జాతరకు ముందు జరగబోయే మహాసభకు సుమారు లక్ష మంది మహిళలు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ మహాసభలో సీతక్క సహితం పాల్గొనబోతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి మోడీ సీఎం రేవంత్ రెడ్డి, న్యాయస్థానాలు ఆదివాసి లను అర్థం చేసుకొనేదిశలోనే ఉన్నారని, ఈ అవకాశాన్ని అర్థం చేసుకొని అంతిమయుద్ధంలో ఆదివాసీ సంఘాలు మమేకం కావాలని అన్నారు. ఈ నెల 12వ తారీకున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసి నిరుద్యోగ కవాతుకు పిలుపు నిచ్చింది అన్నారు కనుకు 9 తెగల ఆదివాసి నిరుద్యోగులతో సహా విద్యార్థులు ఆదివాసీ యువత పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మన వాణిని వినిపించలన్నారు ఈ కార్యక్రమంలో లీగల్ కమిటీ చైర్మన్ విజయ రాంబాబు రిటైర్డ్ డిఎస్పీ కురుసం సీతారాములు, ట్రెజరీ కమిటీ చైర్మన్ తెల్లం వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఆర్టీవోముక్తి భాస్కర్ ఆదివాసి మహిళా చైతన్య శక్తి పూసం వెంకటలక్ష్మి కో చైర్మన్, సనప అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి కారం సుజాత మడవి నాగలక్ష్మి కమల మంగతాయి తదితరులు

**ఘనంగా రాణి దుర్గావతి జయంతి ఉత్సవం..**

భద్రాచలం నియోజకవర్గం పట్టణ కేంద్రంలో రాణి దుర్గావతి జయంతి ఉత్సవం ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది ముఖ్యఅతిథిగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు రాణి దుర్గాదేవి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణి దుర్గావతిని స్ఫూర్తిగా తీసుకొని 9 తెగల ఆదివాసీ మహిళలు లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించే ధర్మ యుద్ధంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివాసి మహిళా చైతన్య శక్తి ప్రధాన కార్యదర్శి సనప అరుణ్ కుమారి పూసం వెంకటలక్ష్మి కో చైర్మన్ రాణి దుర్గావతి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కారం సుజాత పూసం నీరజ కే నాగలక్ష్మి కే రాజేశ్వరి కే సుజాత ఎం సరోజినీ ఏం సుశీల వీదేవి కొరసా భవాని కే లక్ష్మి ఇర్పా నాగరత్నం ముక్తి అలివేలు లక్ష్మీ సోయం సీతారత్నం సిహెచ్ మంగతాయి మమత పాల్గొన్నారు

## సొంత ఖర్చుతో రోడ్లపై గుంతలు పూడ్చుతున్న ఆటో డ్రైవర్ ముజాహి



తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 06. ఇల్లందు సబ్ జైల్ బస్తికి చెందిన మహమ్మద్ ముజాహి.వృత్తి ఆటో డ్రైవర్ అయినా కొన్ని సంవత్సరాలుగా రోడ్లలో ఎక్కడ గుంతలు ఏర్పడ్డ తన సొంత ఖర్చులతో పూడ్చి మానవత్వం చాటుతున్నాడు.ఇదే క్రమంలో ఇల్లందు పట్టణంలోని మినీ బస్టాండ్ ప్రాంగణంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వేసిన సీసీ రోడ్డు గుంతలుగా ఏర్పడి, చిన్న వర్షానికి నీరు నిల్వ ఉండటంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన మహమ్మద్ ముజాహి. ఈరోజు తన సొంత ఆటోలో ఇసుక కంకర సిమెంట్ ను కలిపి తెచ్చిసి ఆ గుంతలను పూడ్చి వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్లపై గుంతల వల్ల అనేక యాక్సిడెంట్లు జరుగుతున్నాయని దానివల్ల ఓ కుటుంబమే రోడ్డుపైకి వస్తుందని తన మాటల్లో తెలిపాడు.

## దేవరుప్పుల మండలంలో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొలి సమయం తొర్రూర్ అక్టోబర్ 6:పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పుల మండలానికి చెందిన చిన్నమడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిదిలు యాదయ్య సతీమణి పరిదుల అంజమ్మ ఇటీవల మృతి చెందగా, పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న వేదన పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు,అదేవిధంగా అదే గ్రామానికి చెందిన మడికొండ లచ్చమ్మ గారు కూడా ఇటీవల మృతిచెందగా, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ బాధ సమయంలో తాను మరియు పార్టీ ఎల్లప్పుడూ వారి పక్కనే ఉంటామని భరోసా ఇచ్చారు.సందర్భంగా వారి వెంట మండల పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, మహిళ నాయకులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారి మానవతా దృక్పథానికి, వారి సానుభూతి భావానికి కృతజ్ఞతలు తెలిపారు.

దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



## బిహార్‌లో 19% ముస్లింలు ఉన్నారు- అయినా వారికి నాయకుడు లేడు: అసదుద్దీన్ ఒవైసీ



బిహార్‌లో 19 శాతం ముస్లింలు ఉన్నప్పటికీ, వారికి సరైన నాయకుడు లేడని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనారిటీ ఓటర్లను ఉద్దేశించి అసదుద్దీన్ ఒవైసీ కీలక కామెంట్స్ చేశారు."యాదవ్, పాసవాన్, ఠాకూర్- ఇలా బిహార్‌లోని ప్రతి సమాజానికి దాని సొంత నాయకుడు ఉన్నాడు. కానీ బిహార్‌లోని 19 శాతం ముస్లింలకు నాయకుడు లేడు."అసదుద్దీన్ ఒవైసీ బిహార్ ముస్లింలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో ముస్లిం జనాభాను పరిగణనలోకి తీసుకుంటే, లోక్‌సభలో కనీసం 50 నుంచి 55 మంది ముస్లిం ఎంపీలు ఉండాలి. ఇలా 50 కంటే ఎక్కువ మంది ముస్లిం ఎంపీలు లోక్‌సభలో ఉంటే, ప్రధాని మోదీ వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చేవారా? అని ఆయన ప్రశ్నించారు.2022 బిహార్ కులగణన ప్రకారం, బిహార్‌లో మొత్తం 13 కోట్ల మంది ప్రజలు ఉన్నారు. వారిలో ముస్లింలు 17.7 శాతం. అయితే 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒవైసీకి చెందిన ఏఐఎంఐఎం అద్భుత విజయాన్ని సాధించింది. రాజకీయంగా అత్యంత సున్నితమైన సీమాంచల్‌లో ఆ పార్టీ 5 సీట్లు గెలుచుకుంది. అయితే ఐదుగురు ఎంఐఎం ఎమ్మెల్యేల్లో నలుగురు తరువాత కాలంలో ఆర్‌జేడీ పార్టీలో చేరిపోయారు.అసదుద్దీన్ ఒవైసీ గత నెలలో తమ పార్టీ ప్రచారం కోసం బిహార్ వెళ్లారు. అంతేకాదు కాంగ్రెస్, ఆర్‌జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమిలో చేరడానికి కూడా తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అయితే అందుకు ఆ రెండు పార్టీలు సుముఖత వ్యక్తం చేయకపోవడం గమనార్హం.బిహార్‌లో ప్రధాన ప్రతిపక్షంగా ఆర్‌జేడీ ఉంది. ఈ పార్టీకి దశాబ్దాలుగా బిహార్ ముస్లింలు మద్దతుగా ఉన్నారు. ఒకవేళ ఒవైసీని తమ కూటమిలో చేర్చుకుంటే, ఆర్‌జేడీ ముస్లింల మద్దతును క్రమంగా కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే ఒవైసీని మహాఘట్బంధన్‌లో చేర్చుకోవడానికి ఆర్‌జేడీ ఇష్టపడడం లేదు. ఈ నేపథ్యంలో ఒవైసీ బిహార్ ర్యాలీ సందర్భంగా తేజస్వి యాదవ్‌పై విమర్శలు గుప్పించారు. తేజస్వి తమ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేను కొనుగోలు చేశారని ఆరోపించారు."మా సంస్కృతి ప్రకారం, తండ్రి జీవించి ఉంటే, కొడుకు కంటే ముందు ఆయనతో సంప్రదిస్తాం. అందుకే మేము ముందుగా ఆర్‌జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కు లేఖ రాశాం. కూటమితో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పాం. తరువాత తేజస్వి యాదవ్‌కు కూడా లేఖ రాశాం. అందులో, మేము ఇంతకు ముందు బిహార్‌లో 5 సీట్లు గెలుచుకున్నాం కనుక మాకు ఈసారి 6 సీట్లు ఇవ్వమని అడిగాం. మహాఘట్బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, ఏఐఎంఐఎం ఎలాంటి మంత్రి పదవులు కోరదని మేము స్పష్టం చేశాం. కేవలం సీమాంచల్ అభివృద్ధి మండలి ఏర్పాటు చేస్తామని లిఖిత పూర్వక హామీ అడిగాం. కానీ వారు స్పందించకపోతే, మనం ఏం చేయగలం. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. ఆర్‌జేడీ మనతో మాట్లాడడానికి, కలవడానికి సిద్ధంగా లేదు. దీనిని బట్టి మోదీ-నితీశ్ కుమార్‌లు మళ్లీ అధికారంలోకి రావడానికి ఎవరు సహకరిస్తున్నారో బిహార్ ప్రజలకు గుర్తించాలి. తేజస్వి కూడా తన రాజకీయ అపరిపక్వతను గుర్తించాలి" అని ఒవైసీ అన్నారు.

## కటక్‌లో మళ్లీ హింస- 25మందికి గాయాలు- ఇంటర్నెట్ సేవలు బంద్-36 గంటల కర్ఫ్యూ



ఇటీవల దుర్గా మాత నిమజ్జన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణలు జరిగిన తర్వాత ఒడిశాలోని కటక్‌లో మళ్లీ ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఆదివారం బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పోలీసులు, ఓ సంస్థ సభ్యులు మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలో 25మంది గాయపడ్డారు. వారిలో ఎనిమిది మంది పోలీసులు ఉన్నారు. దీంతో ప్రభుత్వం ఇంటర్నెట్ సేవలను నిలిపివేసి, 36 గంటలపాటు కర్ఫ్యూ విధించిందితెల్లవారుజామున కటక్‌లోని దుర్గా బజార్ ప్రాంతంలో నిమజ్జన ఊరేగింపు సమయంలో మొదటిసారిగా హింస చెలరేగింది. అర్ధరాత్రి వేళ పెద్ద శబ్దంతో పాటలు పెట్టడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై ఊరేగింపులో పాల్గొన్న వారు ప్రతిఘటించడంతో హింస చెలరేగింది. ఈ గందరగోళంలో కటక్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఖిలారి రిషికేశ్ సహా పలువురు గాయపడ్డారు. ఆ తర్వాత పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. కటక్ నగరంలో ఆంక్షలు విధించారు. ఆ తర్వాత హిందూ పరిషత్ సంస్థ ఆదివారం సాయంత్రం బైక్ ర్యాలీ నిర్వహించడంతో మళ్లీ ఉద్రికత్త పరిస్థితులు తలెత్తాయి.బైక్ ర్యాలీకి అనుమతి నిరాకరిచడంతో ఈ ఘర్షణలు తలెత్తినట్లు కటక్ పోలీస్ కమిషనర్ సురేశ్ దేవదత్త సింగ్ తెలిపారు. 'ఆదివారం కటక్‌లో బైక్ ర్యాలీకి హిందూ పరిషత్ సంస్థ అనుమతి కోరింది. కానీ మతపరమైన ఉద్రికత్తలు తలెత్తే ప్రమాదం కారణంగా అనుమతి ఇవ్వలేదు. అయినా ఆ సంస్థ ర్యాలీకి రావడం వల్ల భద్రతా సిబ్బంది వారికి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే ఆ సంస్థ సభ్యులు ఘర్షణలకు దిగారు. పోలీసులపై రాళ్లతో దాడి చేశారు. అంతేకాకుండా పలు వాహనాలకు నిప్పంటించారు. దీంతో పోలీసులు లాఠీచార్జ్, టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లు ఉపయోగించి వారిని చెదరగొట్టారు. ఈ దాడిలో ఎనిమిది మంది పోలీసులతో సహా 25 మంది గాయపడ్డారు. శనివారం దుర్గామాత నిమజ్జన సమయంలో జరిగిన రాళ్ల దాడిలో ఎవరూ మరణించలేదు. నలుగురు గాయపడగా, ముగ్గురిని అదే రోజు డిశ్చార్జ్ చేశారు. ఒకరు మాత్రమే ఇంకా చికిత్స పొందుతున్నారు. ప్రాణాలు కోల్పోయారు అనేవి తప్పుడు వార్తలే. వాటిని వ్యాప్తి చేసే వారిపై చర్య తీసుకుంటాం' అని సురేశ్ దేవదత్త సింగ్ పేర్కొన్నారు.ఈ ఘర్షణలు కారణంగా 13 ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. 'ఆదివారం సాయంత్రం ఘర్షలు జరగడం వల్ల ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది. ఆదివారం సాయంత్రం సమయంలో కొంత ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు కూడా గాయపడ్డారు. అందుకే నగరంలో 24 గంటల పాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశాం. తక్షణమే కర్ఫ్యూ అమలు చేశాం. అవసరమైతే మరో 24 గంటలు పొడిగిస్తాం. ఇప్పటికే పది కంపెనీల పోలీసు బలగాలు మోహరించాం. అదనంగా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ నుంచి మూడు ప్లాటూన్లు కూడా వచ్చాయి' అని తెలిపారు.ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, మాజీ సీఎం, బిజేడీ అధినేత నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తం చేశారు. కటక్ నగరపు శతాబ్దాల నాటి సంస్కృతిని కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'కటక్ వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన నగరం. ఇది ఐక్యతకు, మత సామరస్యానికి ప్రసిద్ధి. కొందరి చర్యల కారణంగా ఇటీవల శాంతికి భంగం కలిగింది

## బిహార్ పోల్స్: ఎన్‌డీఏ ఇండీ కూటమిలో గెలుపెవరిది?

బిహార్ శాసనసభ ఎన్నికల నగారా మోగింది. పోటీ ప్రధానంగా ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ, ప్రతిపక్ష ఇండీ కూటమి మధ్యే ఉండనుంది. ఈ రెండు కూటముల బలాబలాలేంటి? విజయావకాశాలు ఎంత? పార్టీలకు ఎదురవుతున్న సవాళ్లేంటి తదితర అంశాలను ఈ కథనంలో చూద్దాం.తేజస్వీ యాదవ్ నేతృత్వంలోని ఆర్‌జేడీకి యాదవ్‌లు, ముస్లీంలు బలమైన, నమ్మకమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. బిహార్‌లోని మొత్తం ఓట్లలో యాదవులు, ముస్లిం వాటా దాదాపు 30 శాతంగా ఉంది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ ప్రసాద్ ఈసారి పోటీ చేయకపోతుండటంతో పార్టీ తేజస్విని నాయకుడిగా ప్రకటించింది. ఆయనకు వివాదరహితుడిగా పేరు ఉండటం ఎన్నికల్లో కలిసొచ్చే అంశం. నీతీశ్ కుమార్ యాదవ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో తేజస్వికి ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. ఆ సమయంలో ఆయన యువతలో మంచి గుర్తింపు సాధించారు. బీజేపీ ఓట్లను దొంగతనం చేసి ఎన్నికల్లో గెలుస్తూ వస్తోందని రాహుల్‌గాంధీ చేసిన ప్రచారం బిహార్ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపడం ఇండీ కూటమికి ఉన్న మరో బలంగా చెబుతున్నారు.అయితే ఇండీకూటమికి బలహీనతలు కూడా చాలా ఉన్నాయి. ఆర్జేడీని ఎక్కువగా లాలూ ప్రసాద్ కుటుంబ సభ్యులే నియంత్రిస్తారు. వారిపై పలు అవినీతి కేసులు ఉన్నాయి. ఈడీ దర్యాప్తు చేస్తున్న ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం పార్టీకి మచ్చతెచ్చింది. ఇక తేజస్వి యాదవ్‌కు పార్టీ కేడర్‌లో మంచి ఆదరణ ఉన్నప్పటికీ ఆయన సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ వంటి లాలూ కుటుంబసభ్యుల నుంచి తరచూ విమర్శలు, అసంతృప్తి వ్యాఖ్యలు ఎదురవుతుంటాయి. ఫలితంగా తేజస్వి పార్టీని, కూటమి భాగస్వాములను నడపడం కంటే తన కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దుకోవడంపైనే ఎక్కువ దృష్టి పెట్టవలసి వచ్చింది. ఇది పార్టీకి ఉన్న తీవ్రమైన బలహీనతగా చెప్పొచ్చు.ఆర్జేడీ అవకాశాల విషయంలో యువతరం ప్రధానపాత్ర పోషించే అవకాశం ఉంది. తేజస్వి లాంటి యువ నేత నాయకత్వంలో ఇండియా కూటమి యువతరాన్ని ఆకట్టుకోవచ్చు. ఎన్డీయేలో ప్రస్తుత సీఎం నీతీశ్ కుమార్ యాదవ్ ఈ అంశంలో వెనుకబడ్డారు. ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిగా నిరూపించుకునేందుకు ప్రయత్నిస్తూ తేజస్వి యువతను ఆకర్షిస్తున్నారు. వలసలు, శాంతిభద్రతల సమస్యను లేవనెత్తడానికి ఆయన ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. గతంలో నీతీశ్‌కుమార్ పార్టీతో ఆర్‌జేడీ సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కులగణన నిర్వహించి వెనుకబడిన వర్గాలకు కోటాను పెంచారు. ప్రస్తుతం నీతీశ్ కుమార్ ఎన్‌డీఏలో ఉన్నప్పటికీ, ఓబీసీ, దళితుల మద్దతుతో కోటా పెంపు తమవల్లే సాధ్యమైందని ఆర్‌జేడీ చెప్పుకునే అవకాశం ఉంది. ఎప్పటి నుంచో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడుతోందన్న పేరు ఆర్ జేడీకి ఉంది. కాంగ్రెస్, సహా వామపక్షాలు వంటి భావసారూప్యత కలిగిన పార్టీలతో



పొత్తు ఆర్జేడీకి మేలు చేయనుంది. అలాగే నీతీశ్ కుమార్ ఎన్డీయేలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లన్నీ గంపగుత్తగా ఆర్జేడీ, దాని మిత్రపక్షాలకే పడే అవకాశం ఉంది. చాలా కాలం ఆర్జేడీ అధికారంలో లేకపోవడం వల్ల, పార్టీలోని ప్రధాన నాయకులను ఉత్సాహపర్చడం కష్టంగా మారే అవకాశం ఉందని, ఎన్నికల సమయం వరకు కూటమిని ఐక్యంగా ఉంచడం ఆర్జేడీకి ప్రధాన సవాల్‌గా మారుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా రాజకీయాలను కులాలు అత్యధికంగా ప్రభావితం చేసే రాష్ట్రం బిహార్. 2023 కుల గణన సర్వే ప్రకారం ఈ రాష్ట్ర జనాభా 13.07కోట్లు. అందులో అత్యధికంగా 63.13శాతం బీసీలే. అయితే బిహార్‌లో తీవ్ర వివాదం రేపుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రకారం ఓటర్ల సంఖ్య 7.24కోట్లు. ఇంకా తుది జాబితా వెలువడాల్సి ఉన్నందున కులాల వారీగా ఓటర్ల వివరాలు తెలియాల్సి ఉంది. అయితే జనాభా ప్రకారం చూసుకుంటే బీసీ ఓటర్లు అత్యధికంగా ఉండే అవకాశం ఉంది. ఓబీసీల్లో యాదవుల జనాభా అత్యధికంగా 14.27శాతం ఉంది. దళితులు 19.65శాతం ఉండగా, అగ్ర కులాలు 15.52శాతం. ముస్లింల జనాభా 17.7 శాతం. సంప్రదాయ బద్ధంగా కులాల లెక్కనే పోలింగ్ జరుగుతూ వస్తున్న బిహార్‌లో అక్టోబర్-నవంబర్‌లో జరగబోయే ఎన్నికల్లో అదే పునరావృతం అవుతుందో, లేదో చూడాలి. కనుక ఆయా కులాలు చూపించే ప్రసన్నంపైనే రాజకీయ పార్టీల భవితవ్యం తేలనుంది.

## బురఖా ధరించే ఓటర్లపై ఈసీ కీలక నిర్ణయం- 40సేవలతో కొత్త యాప్ లాంచ్




బిహార్ ఎన్నికల వేళ ఎన్నికల సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికలకు సంబంధించిన అన్ని సేవలను ఒకే వేదికపైకి తెచ్చేలా సింగిల్ యాప్‌ను తీసుకువచ్చింది ఈసీ. వన్ స్టాప్ డిజిటల్ ప్లాట్ ఫారమ్ ఈసీఐ నెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం వివిధ యాప్‌లు, వెబ్‌సైట్‌లో అందిస్తున్న దాదాపు 40 సేవలను ఈ యాప్ కిందకు తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఫలితంగా ఓటర్లు అనేక యాప్‌లు, వెబ్‌సైట్‌లు ఆశ్రయించాల్సిన అవసరం తప్పుతుందని తెలిపింది. ఇందులో పేర్లు తనిఖీ, డిజిటల్ ఫోటో ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్, ఫిర్యాదులు, ఓటింగ్ శాతం, ఫలితాలు తెలుసుకోవచ్చని వివరించింది.

బురఖా ధరించి వచ్చే ఓటర్లపైనా ఎన్నికల సంఘం దృష్టి సారించింది. త్వరలో జరిగే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బురఖా ధరించిన ఓటర్లను తనిఖీ చేసేందుకు అంగన్‌వాడీ వర్కర్లను వినియోగించనున్నట్లు వెల్లడించింది. ఓటర్లను గుర్తించి పోలింగ్ బూత్‌లోకి అనుమతించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, వాటిని కచ్చితంగా పాటించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. బురఖా ధరించిన మహిళల ముఖాలను ఓటర్ కార్డులతో పోల్చి చూడాలని బీజేపీ ఇప్పటికే ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది.మరోవైపు ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ డిపాజిట్ కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ వినియోగం పెరిగిపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తున్నాయని, ఈ క్రమంలోనే ఓటర్లకు ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. మొబైల్ ఫోన్లను మాత్రమే పోలింగ్ స్టేషన్‌కు 100 మీటర్ల వరకు అనుమతి ఉంటుందని, అది కూడా ఫోన్ స్విచ్ఛాఫ్ చేయాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేదని క్లారిటీ ఇచ్చారు. జ్యూట్ బ్యాగులు లాంటి ఇతర చిన్న కవర్లను కూడా ఈ డిపాజిట్ కౌంటర్ల వరకు తీసుకెళ్లవచ్చని తెలిపారు. బిహార్ నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం మాట్లాడిన కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ ఈ నిర్ణయాలు వెల్లడించారు.

పోలింగ్ స్టేషన్‌లో ఉండే సీసీటీవీ ఫుటేజీని కేవలం హైకోర్టులతో మాత్రమే పంచుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఇలాంటి ఎలక్ట్రానిక్ రికార్డులను బహిర్గతం చేయడం వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతుందని అభిప్రాయపడింది. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం జరిగే వెబ్‌కాస్టింగ్ ఫుటేజీని రాజకీయ పార్టీలకు ఇవ్వబోమని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఏదైనా కచ్చితమైన పోలింగ్‌కు సంబంధించి హైకోర్టులో పిటిషన్ దాఖలైన క్రమంలోనే ఫుటేజీని ఇస్తామని చెప్పారు. ఓటు వేసిని వారి వివరాలు ఉండే ఫారమ్ 17ఏను కోర్టులతో తప్ప మరేవరితోనూ పంచుకోబోమని పేర్కొన్నారు. ఇప్పటికే ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నట్లు ఈసీ తెలిపింది. ఫలితంగా అభ్యర్థులను ఓటర్లు తేలికగా గుర్తు పట్టేందుకు వీలుంటుందని, ఇంకా సీరియల్ నంబర్ కూడా పెద్దగా కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించింది.అంతకుముందే బిహార్‌లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 6, నవంబర్ 11న ఓటింగ్ ప్రక్రియ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ ఎన్నికలను ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తామని, 7.43 కోట్ల మంది ఓటు వేయనున్నారని తెలిపారు. ఓటర్లలో 3.92 కోట్ల మంది పురుషులు, 3.50 కోట్ల మహిళా ఓటర్లు ఉన్నారు.

## బిహార్‌లో మోగిన ఎన్నికల నగారా- రెండు దశల్లో పోలింగ్- నవంబర్ 14న కౌంటింగ్

బిహార్ శాసనసభ ఎన్నికలకు నగారా మోగింది. రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. వచ్చే నెల 6, 11న పోలింగ్ జరగనుండగా 14న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 17 నూతన సంస్కరణలు అమలు చేయనున్నట్లు తెలిపిన ఈసీ ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు వినియోగిస్తున్నట్లు వివరించింది. 250 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అశ్వికదళాలతో గస్తీ నిర్వహించనున్నట్లు ఈసీ పేర్కొంది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం 90,712 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వివరించారు. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ కేటాయించామని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో వెబ్‌క్యాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న తొలి విడత నోటిఫికేషన్, 13న రెండో విడత నోటిఫికేషన్ వెలువడుతుందని చెప్పారు. 7 రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11న ఉపఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించింది.

"బిహార్ ఎన్నికలు రెండు విడతల్లో జరుగుతాయి. తొలి దశ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ఈ నెల 10న, రెండో దశ ఎన్నికల నోటిఫికేషన్ 13వ తేదీన రానుంది. తొలిదశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ 17 కాగా, రెండో దశ ఎన్నికల నామినేషన్లకు చివరి తేదీ ఈ నెల 20. నామినేషన్ల పరిశీలన 18, 21 తేదీల్లో



జరుగుతాయి. నామినేషన్ల ఉపసంహరణకు తొలి విడతకు చివరి తేదీ 20 అక్టోబర్, రెండో విడతకు 23 అక్టోబర్. తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న గురువారం జరగనుండగా, రెండో విడత 11 నవంబర్ మంగళవారం జరుగుతాయి. కౌంటింగ్ నవంబర్ 14న ఉంటుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియ నవంబర్ 16 వరకు ముగుస్తుంది."

బిహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. అందులో ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు- 38, ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్లు- 2 ఉన్నాయి. బిహార్‌లో 7.42 కోట్ల మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు. పురుష ఓటర్లు 3.92 కోట్లు, మహిళా ఓటర్లు 3.50 కోట్లు ఉన్నారు. బిహార్ అసెంబ్లీ గడువు నవంబర్ 22లోపు ముగియనుంది. ఆ లోపే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్టు %జుజ% ఇంతకుముందు తెలిపింది. ప్రత్యేక ముమ్మర సవరణ- %వా×=%తో ఓటర్ల జాబితా 'శుద్ధీకరణ' జరిగిందని పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతను సమీక్షించేందుకు ఇప్పటికే సీఈసీ బృందం రెండు రోజుల పాటు బిహార్‌లో పర్యటించింది.

ప్రస్తుతం బిహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి. నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, రెండేళ్లకే నీతీశ్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కూడిన మహాగఠ్‌బంధన్‌లో చేరి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ బంధం కూడా ఎంతోకాలం నిలవలేదు. 2024 జనవరిలో మహా కూటమిని వీడిన జేడీయూ మళ్లీ ఎన్డీయే కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దీంతో మరోసారి నీతీశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఈ సారి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటమల మధ్యే ప్రధానంగా పోటీ ఉండనుంది. బిహార్‌లోని అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రకటించింది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101